మన దేశంలో ఎన్నో ప్రాంతాలలో ప్రస్తుతం పాగు చేయబడుతున్న తైచుంగు నేటివ్ 1 వరి పైరు అత్యధికమైన దిగుబడుల నిస్తుంది అయితే అపాయము. ముఖ్యంగా ఖరీఫ్ లో "బ్లయిట్" వంటి తెగుళ్ళు వచ్చే ప్రమాదం వున్నది. ఈ తెగుళ్ళు గనుక వస్తే, తైచుంగ్ నేటివ్-1 పైరంతా నాశనమవుతుంది.

ఈ ఖరీఫ్‌లో తైచుంగ్ నేటివ్ 1 వరి సాగుచేస్తున్న రైతులు ఈ పాటి ముగిచి వుంటారు, కాబట్టి తప్పకుండా ఈ క్రింద చెప్పినట్లుగా మందులు చల్లి తమ పైరుని కాపాడుకుంటే అధికదిగుబడులను పొందగలరు.

నాలుగు సార్లు మందులు చల్లండి

మొదటి 1, 15వ రోజున 2. 30 వ రోజున 3. 45వ రోజున 4. 60 వ రోజున మొత్తం నాలుగు సార్లు మందులు చల్లండి.

మొదటిసారి రెండవసారి చల్లడానికి ఈ క్రింది మందు తయారు చెయ్యండి

ఒక లీటరు డబ్బాలో నీటిలో 8 టీస్పూనుల (15 సిసి) 50 శాతం పెంటాథియాన్ గాని 7 టీస్పూనుల (36 సిసి) 20 శాతము ఎండిసిగాని 72 గ్రాముల 50 శాతం డిడిటి లేదా 50 శాతం లిండెన్ (తడపగల) పొడిని కలపండి. దీంలో 90 గ్రాముల 50 శాతం కాపర్ ఫంగిసైడ్ లేదా 0. 7 గ్రాముల అగ్రిమైసిన్ కలపండి. ఎకరా పైరుమీద చల్లడానికి 15 లీటరుల డబ్బాలో మందు తయారు చేయండి

ఒక లీటరు డబ్బాలో నీటిలో 8 టీస్పూనుల (15 సిసి) 50 శాతం పెంటాథియాన్ గాని 7 టీస్పూనుల (36 సిసి) 20 శాతము ఎండిసిగాని 72 గ్రాముల 50 శాతం డిడిటి లేదా 50 శాతం లిండెన్ (తడపగల) పొడిని కలపండి. దీంలో 90 గ్రాముల 50 శాతం కాపర్ ఫంగిసైడ్ లేదా 0. 7 గ్రాముల అగ్రిమైసిన్ కలపండి. ఎకరా పైరుమీద చల్లడానికి 15 లీటరుల డబ్బాలో మందు తయారు చేయండి.

ఈ మందును చల్లండి. ఎకరా పైరు మీద చల్లడానికి వరి - కిలోసిన్ డబ్బాలు మందు తయారు

మూడవసారి చల్లడానికి కిలోసిన్ డబ్బాలు నీటిలో 0.3 గ్రాములస్ట్రెప్టోసైక్లిన్ కలపండి. ఈ మందుచల్లండి

నాలుగవ సారి చల్లడానికి మందు కిట్లా సిద్ధంచేయండి.

ఒక కిలోసిన్ డబ్బాలో నీటిలో 8 టీస్పూనుల (15 సిసి) 50 శాతం పెంటాథియాన్ గాని 7 టీస్పూనుల (36 సిసి) 20 శాతము ఎండిసిగాని 72 గ్రాముల 50 శాతం డిడిటి లేదా 50 శాతం లిండెన్ (తడపగల) పొడిని కలపండి. దీంలో 90 గ్రాముల 50 శాతం కాపర్ ఫంగిసైడ్ లేదా 0. 7 గ్రాముల అగ్రిమైసిన్ కలపండి. ఎకరా పైరుమీద చల్లడానికి వరి - కిలోసిన్ డబ్బాలు మందు తయారు

ఈ మందులు కొనడంలోగాని కలపడములోగాని ఏదయినా సందేహం వస్తుంటే మీ గ్రామ సేవకుడు లేదా మీ జిల్లా వ్యవసాయశాఖాధికారిని సంప్రదించండి. (ఎఫ్. ఎ. యు

అనంతపూర్ జిల్లాలో ఘోర క్షామ పరిస్థితులు

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి బస్సు

అనంతపూర్, ఆగస్టు 16

క్షామ పరిస్థితులు మూలముగా అనంతపూర్ జిల్లా గుత్తి కదిరి పెనుగొండ, గోరంట్ల తదితర ప్రాంతాల ప్రజలు తిండిలేక దుంపలు, మొక్కలు, ఆకులు తింటున్నారని క్షామ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి మొన్న పత్రికా విలేకరులతో చెప్పారు.

వారు ఎండిపోయాయి. చెరువులలో ఇంకా నీరు రాలేదు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకొని క్షామములో పరిస్థితులు తీవ్ర విషమ స్థితికి రాకుండా తీస్తాయని ఆశిస్తున్నారు.

ఇక్కడి ప్రజల దుర్భర పరిస్థితులు పరిపాలనా విభాగానికి మా యనిమిత్త అని యాం యల్. సి. శ్రీ సుబ్బరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు శ్రీ చిదంబరరెడ్డి పేర్కొన్నారు.

జనాభాలో అత్యధిక సంఖ్యాకులు పట్టణాలకు వెళ్ళి బిక్షమెత్తుకుంటున్నారు.

శ్రీ ఎస్. కె సర్గుంద్‌కర్

హైదరాబాదు ఆగస్టు 16

పింగళి వెంకయ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. కె సర్గుంద్‌కర్ జాతీయ కార్పొరేషన్ అభివృద్ధి కార్పొరేషన్ (కాచి) మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించబడినారు.

పేలుడు ప్రమాదంలో ఇద్దరి మృతి

హైదరాబాద్ ఆగస్టు 6

నెల్లూరు పట్టణంలో గత శుక్రవారము కాలువపాలెం తయారుచేసే ఒక ఇటి ప్రేలుడు సంభవించి ఇద్దరు తగిలిపోయారు, ఒక స్త్రీగాయపడినది.

మహబూబ్‌నగర్‌లో

మహబూబ్‌నగర్ మండల కాంగ్రెస్ కమిటీ నిన్న ఘనముగా స్వాతంత్ర్య దినోత్సవం జరిపింది. వెల్దర్ మెన్ శ్రీ యస్. చంద్రయ్య పతాకాన్ని ఆవిష్కరించారు.

కాంగ్రెస్ కార్యాలయంపై శ్రీ రిడ్డిలి గణపతి పతాకాన్ని ఎగురవేశారు.

మండల గ్రంథాలయ లో పురపాలక సంఘ వైస్ చైర్మన్ శ్రీ సత్తూరు రంగయ్య జాతీయ పతాకం ఎగురవేశారు.

పాలమూరు పురపాలక సంఘం కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ ఎస్.

జనరల్ నగరాలలో

15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జనరల్ నగరాలలోని వివిధ సంస్థలు ఘనముగా జరుపుకున్నాయి.

బిబిర మండల్

కాంగ్రెస్ కమిటీ సాధారణ ఉన్నత పాఠశాల, వైశ్యహాస్టల్, అనేక స్థానాలలో పతాక ఆవిష్కరణలు జరిగినాయి.

సీతాఫల్‌మండీలో

15 ఆగస్టు 1966 ఉదయము గం. 7.00 లకు సీతాఫల్‌మండీ దేవాలయ ఆవరణలో శ్రీ యం. యం. హాషిం, యం. యల్. ఎ. దేవాలయ కార్యనిర్వాహణ అధికారి పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ ఎ. రాజు శ్రీ ఆచార్యులు ప్రధాన కార్యక్రమ మరియు పతకధారులు ఉపన్యసించారు.

ఆర్య ప్రాథమిక పాఠశాల

ధాదర్ ఘాట్ ఆర్యప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. విద్యాకమిటి ప్రెసిడెంట్ శ్రీ యస్. దేవరాజు అధ్యక్షత వహించారు అర్చకసమాజ్ మంత్రి శ్రీ కె. లక్ష్మీ రమణయ్య పతాక ఆవిష్కరణ చేశారు.

అడ్డిక్‌మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

15 ఆగస్టు స్వాతంత్ర్య దినవేడుకలు జరుగుచున్నవి. పా. పా. అడ్డిక్ మెట్ నందు ఉదయము గం. 8 00 కు శ్రీ కె. లక్ష్మణదాదాయులు ప్రధాన ఉపాధ్యాయులు జెండా వందనము జరిపారు. తరువాత విద్యార్థులకు స్వాతంత్ర్య దినము ప్రాముఖ్యతను శ్రీ యస్. కె. శివయ్య తెలియజేసినారు.

శ్రీ ముకుంద ప్రాథమిక పాఠశాల

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శ్రీ ముకుంద ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు శ్రీ పి. కె యల్. నిర్మలాబాయి ప్రధాన ఉపాధ్యాయిని విద్యార్థులకు స్వాతంత్ర్య దినవ ప్రాముఖ్యతను తెలిపారు. తరువాత విద్యార్థులకు ఆటల పోటీలు జరపబడెను. ఆదివారి సాయంత్రం 7 గంటలకు పాఠశాల ఆవరణలో సమోదకార్యక్రమము శ్రీ శంకర్ రావు పురస్కారాలు సంఘ సభ్యుల అధ్యక్షతన జరిగిన ఆ కార్యక్రమములో "త్యాగమూర్తులు" అను సాంఘిక నాటక ప్రదర్శన జరపబడినది.

శ్రీ వీంద్ర బాలానంద సంఘము

దిల్‌సుఖనగర్ శ్రీ వీంద్ర బాలానంద సంఘం వారు స్వాతంత్ర్య దినోత్సవము అతి వైభవముగా జరుపుకున్నారు.

ఉపాధ్యాయులు శ్రీ కె. యు. వి. రమణరావు పతాకగీతం పలికి శ్రీ పి. శేషకల్పశాయి పతాకావిష్కరణ చేశారు.

అటు తర్వాత రవీంద్ర బాలానంద సంఘం వారి "వాల్మీకి" నాటకం మానవతీరము విగ్రహమందిర్ యోగానందం (అనిసైటు డైరెక్టర్) ఆవిష్కరించారు.

ఆ తర్వాత శ్రీ జి రామకృష్ణ శ్రీ కె. వి

ANDHRA MATRIC

As the last date for payment of Exemption Fees is fast approaching, Candidates intending to take the Matriculation Examination of the Andhra University in March, 1967 are advised to join us atonce.

Classes in English and Telugu media are running in full swing. There are separate classes for girl students in the afternoons and for employees in the evenings. Candidates who have studied atleast upto VIII class and are capable of putting in regular and hard work can get through this examination very easily as it comprises 5 simple subjects only. Postal tuition and Affiliation also available.

For further details please contact personally, phone 34936 or remit 50 paise.

PEOPLES TUTORIAL COLLEGE
Gunfoundry, Hyderabad



హైద్రాబాద్-ఎ

గురువారము, ఆగస్టు 18
405.4 మీ (740 కిలోసై)

ఉ. 6.00 వందేమాతరం, 6.10 భక్తి గీతములు, 6.40 బాలబాలికలకు, 6.45 మా కథ, 6.50 సుప్రభాతగోష్ఠి, 7.00 వార్తలు, 7.15 విజయవాడ వలె, 7.45 సుగమసంగీత, 8.00 బాలబాలికలకు, 8.15 సాంఘిక, 8.30 విజయవాడ వలె, 9.00 వాతావరణ సూచన.

11.45 మాధ్యమిక పాఠశాలలకు, 12.05 వర్షాధార వ్యవసాయ సమాప్తి.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము, 1.00 స్త్రీలకు (ఉర్దూ), 1.30 అంతాక్షరి, 1.40 చిత్రపథ సేవ, 1.50 కథ, 2.00 వాతావరణ సూచన లలిత సంగీత, 2.10 ఉ. శంకరరావు విజాపూర్ కర్: వేణువు, 2.30 వర్షాధార సమాప్తి.

సా. 5.30 స్థానిక వార్తలు, 5.35 గ్రామజత్రి, 5.50 శాంతివిహార్, 6.00 అంతాక్షరి, 6.05 పాంతీయ కార్యక్రమం (ఉర్దూ) 6.15 పాంతీయ వార్తలు, 6.25 ముఖ్య వార్తలు, 6.35 వ్యవసాయ విషయాలు, 7.00 తెలుగు, 7.15 దీక్ష, 7.30 చతురంగం, 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 న్యూస్ రీల్, 8.40 లలిత సంగీతం, 8.55 పార్లమెంటులో నేడు, 9.00 అంతాక్షరి, 9.15 ఉర్దూ, 9.30 ఆంగ్ల పాఠం గం. 10.00 కె.వి.ఎస్. రావు. 10.30 అంతాక్షరి, 10.35 వాతావరణ సూచన, అనగణమన. వర్షాధార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ. 6.00 హైదరాబాదు ఎ వలె, 7.45 వర్షాధార సమాప్తి.

49.12 మీ (6120 కిలోసై)

8.00 హైదరాబాద్ ఎ వలె, 9.00 వాతావరణ సూచన, వర్షాధార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

11.45 హైదరాబాద్ ఎ వలె, 12.05 వర్షాధార సమాప్తి.

తేగ బజార్, హైదరాబాద్ (ఆం.ప్ర) మ. 12.30 హైదరాబాదు ఎ వలె. 1.00 శ్రీ హనుమాన్ వర్మ శాస్త్రి: వయో

త్వరలో ప్రారంభం
ఎ. పరోత్తమ్ దాస్
మెయిన్ (ఖేంచర్-బొంబాయి)
17 5, పటేల్ మార్కెట్
హైదరాబాద్, ఫోన్ 49709
కొత్త హోల్ సేల్ క్లాత్ షాపు
"విజయ్ సన్"
మరియు
పేరు ప్రఖ్యాతి గాంచిన
టెక్స్‌టైల్ మిల్స్ ఇతర వస్త్రములకు
సోల్ సెల్లింగ్ స్టాకిస్టులు
మరియు వెరాన్స్ * టెరిలీన్ * టెటోరిన్ రకములుకూడా కలవు.
A.A. ఒకసారి దర్శిస్తే మీకు తెలుస్తుంది



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో గాస్టి నిమాదార్ బాలబాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన లిమరాలా పోటీలో పాల్గొంటున్న విద్యార్థులు.

నిరక్షరదీక్ష కొనసాగిస్తున్న జ్ఞర్ణకారుల మూడో జట్టు

హైదరాబాద్, ఆగస్టు 16

బంగారు కంటోన్మెంటు రద్దు పరిచే విషయమై స్వర్ణకారులు నిరాహారదీక్షం ముందు నిరంతరంగా కొనసాగిస్తున్న నిరాహారదీక్షలో నిన్న ఒక స్త్రీతో సహా 8 మందివున్న మూడోజట్టు పాల్గొన్నది.

శ్రీ సుతిరు వల్లం కమ్మన్ (గుంటూరు) శ్రీ యుసుబు మిడబొద్దిగాను (హన్మకొండ (బార్ కూడ్), మహేశ్వరం విశ్వనాథారి (ఉప్పలజార్), గంగయ వెల్లి సువర్ణకారి (ఉప్పలజార్), అప్పవల్లి నరసి హోచారి (యాఖుత్ పుర), కిసారే జగన్నాథ్ (యాఖుత్ పుర), సి వీరప్పమ్మణి (గౌలిపుర), శ్రీ భోనాల (అమ్మయ్య (గౌలిపుర) నిరశన దీక్ష కొనసాగిస్తున్న మూడోజట్టులో వున్నారు.

ముఖ్యమంత్రికి మున్నూరు కాపు మహాసభ సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 16

మున్నూరుకాపు జిల్లా రాష్ట్రంలోని వెనుకబడినతరగతుల జాబితాలో చేర్చక సందర్భంలో తమ హర్షాన్ని వ్యక్తపరుస్తూ ఆంధ్రప్రదేశ్ మున్నూరు కాపు మహాసభ ముఖ్యమంత్రి మొన్న సన్మానించారు. మున్నూరు కాపుమహాసభకు ఉ ముఖ్యమంత్రి పుష్పమాలాలంకృతుడు చేశారు. వనాయతిరాజ్ మంత్రి డా యం. అమ్మిరెడ్డి యం.యల్.ఏ. శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, రాష్ట్రపంచాయితీ పరిషత్ అధ్యక్షులు శ్రీ కె.వి. వెంగళరావు, శ్రీ అన్నం విశ్వనాథరావు ప్రభృతులు పై సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి అభినందించారు.

ఈ సభకు ఎ.పి.సి.సి. ఛీఫ్ శ్రీ జి. రెడ్డి అధ్యక్షత వహించారు.

వెనుకబడిన తరగతులు తమ బాధ్యతను అందుకోగలిగే శక్తి సంపాదించుకోవాలని వారు ఉత్తమ స్థితికి చేరుకునే వరకు ప్రభుత్వ సహాయం వుండాలని ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది.

లిక్, 1.30 హైదరాబాదు ఎ వలె 2.10 గాలిపటం, 2.20 హైదరాబాదు ఎ వలె, 2.30 వర్షాధార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా. 5.30 హైదరాబాదు ఎ వలె, 7.00 తెలుగు, 7.15 హైదరాబాదు ఎ వలె, 9.15 జాతీయ గీతాలు, 9.20 విరామ సంగీతము. 9.30 హైదరాబాద్ ఎ వలె, 10.00 గాత్ర సంగీతం, 10.30 హైదరాబాద్ ఎ వలె 0.35 వాతావరణ సూచన. అనగణమన, వర్షాధార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ. 6.00 సుప్రభాతం, శుభోదయం, 6.10 భక్తి గీతాలు, 6.40 అంతాక్షరి, 6.45 మా కథ ముక్తావళి, 6.50 బజారు ధరలు, 7.00 తెలుగు, 7.15 కొల్లి సుబ్బారావు: వేణువు, 7.45 సంగీత శిక్షణ, 8.00 అంతాక్షరి, 8.15 హిందీ, 8.30 పి. సూర్యారావు, 9.00 వర్షాధార సమాప్తి.

మ. 11.45 మాధ్యమిక పాఠశాలలకు, 12.05 గాలిపటం, 12.15 వార్తలు-బ్యాళ్ళు, దేశభక్తి గీతాలు, 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 కొల్లి సుబ్బారావు: వేణువు, 1.30 అంతాక్షరి, 1.40 హిందీ, 1.50 తెలుగు, 2.00 వాతావరణ సూచన, వర్షాధార సమాప్తి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామజత్రి, 5.50 శాంతివిహార్, 6.00 అంతాక్షరి, 6.05 పాంతీయ కార్యక్రమం, 6.15 పాంతీయ వార్తలు, 6.25 ముఖ్య వార్తలు, 6.30 వ్యవసాయ విషయాలు, 7.00 తెలుగు, 7.15 దీక్ష, 7.30 చతురంగం, 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 న్యూస్ రీల్, 8.40 చిత్ర తరంగిణి, 8.55 పార్లమెంటులో నేడు, 9.00 అంతాక్షరి, 9.15 వార్తలు, 9.20 విరామసంగీతము. 9.30 ఢిల్లీ నుండి లైవ్ 10.00 మీట్ మదీనా పాకిస్తాన్, 10.30 అంతాక్షరి, 10.35 అనగణమన వర్షాధార సమాప్తి.

శ్రీ శారదా నికేతనం ద్వితీయ సాంస్కృతిక ప్రదర్శనం

హైదరాబాదు, ఆగస్టు 18

రాజధానిలో సాంస్కృతికరంగంలో ఇతోధికంగా కృషిచేస్తున్న శ్రీశారదా నికేతనం ఇటీవల రవీంద్ర భారతిలో తమ ద్వితీయ సాంస్కృతిక ప్రదర్శనాన్ని వైభవంగా జరిపింది.

ఆ సాయంత్రం ప్రదర్శనానికి ఉపరాష్ట్రపతులు శ్రీ వి.వి. గిరి విచ్చేసి శ్రీ కమ్మారెడ్డి కృష్ణమూర్తి సప్త ఉత్సాహవంతంగా పని చేస్తున్న యువ కళాకారులకు, నటులకు, తర్వాత అవధానం ఇస్తూ కళాకారులకు సప్త విద్యావంతులకు అభినందించారు.

ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత శ్రీ నార్ల చిరంజీవి విచ్చేసారు. శారదా నికేతనం అధ్యక్షులు శ్రీ పి. ఆర్. శర్మ సదస్యులకు స్వాగతము చెప్పారు. శ్రీ బి. యస్. మూర్తి కార్యక్రమాలను వివరించారు. ఈ ద్వితీయ సాంస్కృతిక ప్రదర్శన సందర్భముగా వీరు కొన్ని నాటికలు ప్రదర్శించారు.

మొదటి నాటిక "నిజం చెప్పు" మన పత్రికా ప్రధానమైన ... పాత్రధారులు కుటుంబకర్త ఆమె ఆత్మహత్య అనంతరం నిజ తెలుసుకొని విచారిస్తారు. ఈ నాటికలో శ్రీయుతులు పి. వెంకటేశ్వరరావు, సాలిమన్ రాజు, ఓ.వి. కె రావు పి. గోపాల కృష్ణ, శ్రీమతి మీనాక్షిమూర్తి చక్కగా నటించి ప్రేక్షకులను మన్ననలు పొందారు. ఈ నాటికను శ్రీ అభిమన్యు, శ్రీ కె. వేణుగోపాలరావు రచించారు.

రెండవది ప్రముఖ రచయిత అనిమిషకవి చివరకు మిగిలేది పాత్రధారి ప్రధానమైన నటీనటులు చక్కగా నటించారు. నాయక పాత్రధారి శ్రీ పి. వెంకటేశ్వరరావు ప్రేక్షకులకు సత్యాన్ని ప్రదర్శించారు. ఈ నాటికను శ్రీయుతులు పి. మోహన్, ఎ. రామారావు, కె. సూర్యకుమారి, కె. సుధ, మనోహర్, రమణ, శ్రీమతి మీనాక్షిమూర్తి.

కుమారి టి. సూర్యకుమారి తక్కువ భరతనాట్యం ప్రదర్శించి రసజ్ఞులకు అందించారు.

ఇవేకాక ఈ నికేతనం వాద్యబృందం వారు భావమైన పాటలు, లలిత సంగీతము వినిపించారు.

శ్రీ కాకుకృష్ణశర్మ వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది.

గార్లపహాడు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నిక

మహబూబ్‌నగర్, ఆగస్టు 16

గార్లపహాడునందు 1966-67 సంవత్సరానికి శ్రీ నారాయణరెడ్డి సర్పంచు అధ్యక్షతన, శ్రీ నూడ మల్లారెడ్డి ఉపసర్పంచు, గార్లపహాడు సమీపమున విద్యార్థి సంఘపు ఎన్నికలు రహస్యపు ఓటు పద్ధతిన జరిగినవి. అందు ఈరిగువారు విద్యార్థి సంఘమునకు ఎన్నికైనారు.

అధ్యక్షుడు: అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు: చెన్నారెడ్డి కార్యదర్శి: జహీర్ అహ్మద్, సహాయ కార్యదర్శి: కృష్ణయ్య.

శ్రీ నవయుగ ఆనందహాజిసేవా సంఘం

హైదరాబాద్, ఆగస్టు 16

శ్రీ నవయుగ ఆనంద్ హాజిసేవా సంఘం (ఆజాపురం, హైదరాబాద్) అధ్యక్షులు కె. పరమేశ్వర్ సంవత్సరాయతీ సమితి రాజేంద్రనగర్ గాలిచే ఆగస్టు 15 వ తేదీ పాఠశాల స్వర్ణోత్సవ సందర్భముగ సోమవారం నాడు జండావందనము చేసి పిదప సంఘమునకు ప్రధాన పోషకులు చేశారు. ఉపాధ్యక్షుడు హాజీ ఖుర్షీద్ మొయిద్దీన్ అహ్మద్ అధ్యక్షత వహించారు.

నవయుగ ఆనంద హాజిసేవా సంఘ ఆజాపురం కార్యకర్తలు:

అధ్యక్షుడు పి. పాపయ్య ఉపాధ్యక్షుడు జి. రాములు, కార్యదర్శి ఎం. సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జి. సత్య నారాయణ రిజిస్ట్రార్ కె. ఈశ్వరయ్య, కోశాధికారి పి. లక్ష్మయ్య మెంబర్లు: యం. మైసయ్య, పి. మైసయ్య, డి. ఈశ్వరయ్య, డి. సత్యనారాయణ, జి. సత్యనారాయణ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

కార్యదర్శి యం. సత్యనారాయణ గారు సంఘం తరపున ఉపన్యసించారు.

రాష్ట్రపతి వధకు పాల్పడిన పోలీసు అధికారి శ్రీ ఎన్.సి. నారాయణ. వీరు రాష్ట్రపతి ముందే పోలీసు ఔట్‌పోస్టు నూనె కొట్టు నాశనం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి భద్రతా అధికారిగా ఉంటున్నారు.

గ్రంథాలయ శిక్షణ కాలేజీ ప్రారంభోత్సవం

విజయవాడ, ఆగస్టు 16

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన గ్రంథాలయ శిక్షణాలయ ప్రారంభోత్సవం విజయవాడలోని పర్యాటక భవనములో ఇటీవల జరిగింది. ఈ సభకు గ్రంథాలయ పితామహ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు.

సంఘ అధ్యక్షులు శ్రీ కోటాబత్తుల నారాయణరావు స్వాగతము చెబుతూ దాదాపు మూడు సంవత్సరముల నుండి కంటున్న కలలు యీనాటికి కార్యరూపములోకి రావడానికి తోడ్పడిన ప్రభుత్వాన్ని అభినందిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగవలెనని, కష్టపడి చదువవలెనని విద్యాలయానికి పేరు తేకలెనని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళవలెనని చెప్పారు. ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయ పాలకులు శ్రీ జి. సత్యంగారు శిక్షణాలయాన్ని ప్రారంభిస్తూ పాఠశాల ప్రారంభోత్సవము సంఘటితతో సుకర్ణాకరాలతో లభించవలసిన దేశ భవిష్యత్తు గ్రంథపాలకుల అవసరము ఎంతో కలదని చెప్పారు.

దేశములో వివిధ ప్రాంతములనుండి వచ్చిన శిక్షణాలయ ప్రధానాధ్యాపకులు శ్రీ వెంగాపెంటప్పయ్యగారు చదివారు. ఆనంతరము సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు 1920 సంవత్సరం నుండి పేటిరకు గ్రంథాలయ శిక్షణ విషయమై ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘం వారి కార్య క్రమాన్ని వివరించారు.

గ్రంథాలయ పితామహ శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారు తన అధ్యక్షోపన్యాసములో ప్రభుత్వము గుర్తింపుతో శిక్షణాలయము ప్రారంభింపబడుతున్నందుకు సంతోషాన్ని ప్రకటించారు. గ్రంథాలయములన్ని యోగ్యం పొందినవారిని గురించి వివరించారు. శిక్షణాలయం కార్యక్రమంగా నెలగొనవలెనని ఉపదేశించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ హరి అదిశేషులు గారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు గురించి భయపడవలసిన పని లేదనియు, జ్ఞానము పొందవ ప్రయత్నము కావలెనని పిల్లి విద్యార్థులు పిదప పండిత గొల్లపాటి వెంకటసుబ్బయ్యగారు ప్రసంగిస్తూ యీ రోజు చాలా మదినమని, ఇంతటి మంచిరోజు రావడానికి శ్రీ అయ్యంకి మొదలైన వారు విశేషముగా కృషి చేశారని చెప్పారు.

గడివాడ శ్రీ ఎ.ఎస్. ఆర్. కళాశాల గ్రంథపాలకులు శ్రీ కాళు వేంకటరావుగారు ప్రసంగిస్తూ గ్రంథాలయ సేవలకు డబ్బుకన్నా సేవాభావము హెచ్చుగా వుండవలెనని గ్రంథపాలకులు శిక్షణతోపాటు చదివే అలవాటు పెంపొందించు కోవాలని చెప్పారు.

కృష్ణా జిల్లా రీజనల్ లైబ్రరీ అధికారిణి కార్యదర్శి శ్రీ కె. వాగేశ్వరరావు గారు ప్రసంగిస్తూ శిక్షణాలయములో శాస్త్రీయ అంశాలతో పాటు ఉద్యమాభివృద్ధి కోర్పు విషయాలను కూడా తెలియజేయవలసి చెప్పారు.

సభ జరుగు సమయములో శిక్షణాలయము విద్యార్థులు పఠన పఠన గ్రంథాలయ గేయములను కర్ణపేయముగా గానము చేశారు.

అంతకంటే శ్రీ పాతూరి నాగభూషణంగారు వేదికపై ఉన్నవారిని పెద్దలను సభ ఆయా దంగా జరగడానికి తోడ్పడిన మిత్రులను కృతజ్ఞత తెలియచేశారు.

షిల్లాంగ్‌లో కమ్యూనిస్టు నేతల అరెస్టు

షిల్లాంగు, ఆగస్టు 16

కమ్యూనిస్టుపార్టీ ఉభయ శాఖలకు చెందిన 12 మంది నాయకులను నిర్బంధ అరెస్టుచేసి భారత రక్షణ చట్టం 14 నిర్బంధంలో పెట్టారు.

స్వాతంత్ర్య దినంవారు ఆల్ పక్షపక్షాల మాలకంగా "విరసన దినం" జరుపుకున్నందుకు గాను ముందు జాగ్రత్తగా పై అరెస్టులు జరిపినట్లు పోలీసులు చెప్పారు.

కాయిలాండ్‌లో కమ్యూనిస్టుల కుట్ర

కాగుంక్, ఆగస్టు 16

ప్రభుత్వాలను కూలదోయడం చేసే ప్రయత్నంలో కమ్యూనిస్టు పార్టీ గత కొన్ని రోజుల నుండి కొందరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడైంది. ప్రాంతీయ పోలీసు డైరెక్టరు జనరల్ ఇక్కడ చెప్పారు.

దర్యాప్తు కొనసాగుతున్నాయి. ఇతర వివరాలేవీ అందుబాటులో లేవని మొన్న నిట్టర్లాండ్ పరిధిలో వెళ్ళే ముందు విలేకరులతో అన్నారు.

నేడు, రేపు ఉ. 11.30 కు

ప్రత్యేక ఆట:

శభాష్ రాముడు

కా: యస్. టి. రామారావు, దేవిక, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు.

తమిళ్ హైదరాబాద్

9వ సంయుక్త వారం

ప్రణయగీతాలతో, విశేష కృత్యాలుగల చిత్రం.

శక్తి విలాస్:

సావన్ కి ఘటా

(తుస్సుమన్ కలర్)

కా: మనోజ్‌కుమార్, శర్మిలా టాగూర్, ముంతాజ్, ప్రాణ్.

నిర్మాత, దర్శకుడు: శక్తి సామంత

సంగీతం: ఓ. పి. నయ్యర్

లిబర్టీ ప్రకాశ్ హైదరాబాద్

మినర్వా నిజాంబాద్

ఆటలు: 8-15, 6-30, 9.30

శ్రీ సి. సత్యనారాయణ రిలీజ్

6వ సంయుక్త వారం

శ్రద్ధాంజలి: (రెండు రీళ్ళు) పరిశీలించుట

గురుదత్ ఫిల్మ్స్ (ప్రై) లిమిటెడ్

బహారేఁ ఫిర్ భి ఆయేఁగీ!

కా: మాలాసిన్హా, ధర్మేంద్ర, తనూజ, రెహమాన్, జానీవాకర్.

దర్శకత్వం: సహీద్ లతీఫ్ సంగీతం: ఓ. పి. నయ్యర్

అశోక్ హైదరాబాద్ ఆషా హైదరాబాద్

ప్యారడైజ్ నిజాంబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30

మరియు శారద- నాందేడ్

శ్రీ జయ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

జేమ్స్‌బాండ్ చలనచిత్రరంగంలో కనివినీ ఎరుగని అత్యద్భుత సాహస కృత్యాలుగల చిత్రం.

"SECRET AGENT FX-18"

(పరోక్షనుండు మాత్రమే) (తుస్సుమన్ కలర్ - సినిమాస్కోప్)

కా: కెన్ క్లార్క్, జానీక్లెయిర్, జాక్సన్ డిక్ మైన్, జానియల్ సిజాల్ డి.

జమ్‌ఖుద్ మహల్ హైదరాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9.30

ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి:

యన్. ఎ. టి. వారి:

జయసింహ

(పరిపూర్ణ ప్రేమ)

దర్శకత్వం: యోగానంద్ సంగీతం: టి. వి. రాజు

కా: యన్. టి. రామారావు, జాంతారావు, యన్. టి. రంగారావు, రేలంగి, గుమ్మడి, అంజలి, పద్మనాభం, రాజబాబు వగైరా.

కమల్ - హైదరాబాద్

చిరకాల 3 ఆటలు: 2-15, 6-00, 9-30

శ్రీ సేవన్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 4వ సంయుక్త వారం

కా: అంజలి, గీతాంజలి, గుమ్మడి, పద్మనాభం, ప్రభాకర్ రెడ్డి, ఉదయకుమార్, చలం, బాలకృష్ణ త్యాగరాజు వగైరా.

సాగర్ * అంజలి

హైదరాబాదు నిజాంబాదు

ఆటల సమయములు:

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

లక్ష్మి- వరంగల్ తీరందాజ్ -కరీంనగర్

—ఉషా రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

న్యూయార్క్ కాలింగ్
సూపర్ డ్రాగన్

(పరోక్షనుండు మాత్రమే)

రాయల్ హైదరాబాద్ నటరాజ్ నిజాంబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9 30

దక్షిణదేశ నటులకి థియేటర్ల బుకింగ్ కొరకు సంప్రదించండి:

మెసర్స్: శ్రీ బాలాజీ పిక్చర్స్, రాష్ట్రపతిరోడ్, నిజాంబాద్

శ్రమవీర్

జాతీయ బహుమతులు

జాతీయ భద్రత అవార్డులు

న్యూఢిల్లీ, ఆగస్టు 16

1966వ సంవత్సరానికిగాను శ్రమవీర్ జాతీయ బహుమతులను, జాతీయ భద్రత బహుమతులను బహూకరించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తూ కార్మిక, ఉద్యోగ కల్యాణ, పునరావాస శాఖ (కార్మిక, ఉద్యోగ కల్యాణ విభాగము) ఈరోజు ఒక పత్రికా ప్రకటన చేసింది.

కర్మాగారాలు, గనులు, తోటలు, కార్యాలయాలలో పనిచేసే పనివారు, ఉత్పత్తి పెరగడానికి లేదా సామర్థ్యం పెంపొందటానికి ఉపయోగ పడేటట్టుగా చేసే సూచనలను శ్రమవీర్ జాతీయ పథకము కింద జాతీయ స్థాయిలో గుర్తించడము జరుగుతుంది.

ఉత్పత్తి పెరగడానికి, లేదా సామర్థ్యము అభివృద్ధి పెరగటానికి ఉపయోగపడే సూచనలుచేసే పథకము అమలులో ఉన్న సంస్థలలోని పనివారికి ఈ బహుమతి వర్తిస్తుంది. ఒక్కొక్కటి రూ. 2000 విలువగల క్లాస్ "ఎ" బహుమతులు ఐదు, ఒక్కొక్కటి రూ. 1000 విలువగల క్లాస్ "బి" బహుమతులు 10, ఒక్కొక్కటి రూ. 500 విలువగల క్లాస్ "సి" బహుమతులు 20 ఏటేటా బహూకరిస్తారు.

జాతీయ భద్రతా బహుమతులకింద వాణిజ్యసంస్థలు అమలులో ఉన్నాయి. ప్రమాదాల నివారణ విషయములో పాటింపవర్గము, పనివారు, ఇరువురు గాను శ్రద్ధ వహించేట్టుగా గాను, పోత్సాహించు నిమిత్తమే ఈ పథకాల ఉద్దేశము.

1946వ సంవత్సరపు ఫ్యాక్టరీల చట్టము వర్తించి, క్వార్టర్ సంవత్సరములో కనీసము 1 లక్షల మానవ గంటలైనా ఓవర్ టైమ్ పనిచేసే పరిశ్రమలకు వర్తిస్తాయి. ఈ పథకాలు వర్తిస్తాయి. ఈ పథకాల కింద రోజుకు బహుమతులు టాపీలు బహూకరిస్తారు.

ఈ బహుమతుల పథకాల కింద వచ్చే దరఖాస్తులను, ప్రత్యేక సంఘము పరిశీలిస్తుంది. దరఖాస్తులు పరిశీలించటానికిగాను ప్రత్యేకముగా బహుమతుల సంఘాన్ని యేర్పాటు చేశారు. పథకాలను గురించిన వివరాలను, దరఖాస్తు ఫారాలను, పెంపకటి, శ్రమవీర్ సేవల్ ఎవార్డు కమిటీ సేవల్ సేఫ్టీ ఎవార్డు కమిటీ డైరెక్టరేట్ జనరల్ ఫ్యాక్టరీ ఎడ్వైస్ సర్వీస్ అండ్ లేబర్ ఇన్‌స్టిట్యూట్స్, 2-ఎ/8, అసఫ్ అలీ రోడ్, న్యూఢిల్లీ 1 అన్న చిరునామా కూడా పంపవచ్చును.

1966 సెప్టెంబరు 30వ తేదీలోగా అందేటట్టుగా దరఖాస్తులు పంపాలి.

పొంగుతున్న యమునానది పథకము

న్యూఢిల్లీ, ఆగస్టు 16

గతవారమురోజులుగా క్రమముగా పెరుగుతున్న యమునానదిలో నీటిమట్టం 675.40 అడుగులకు వచ్చింది. గత పదేళ్ళలో ఇది అత్యున్నతస్థాయి.

1956లో అడుగున్న ఎన్నడూ లేని అత్యున్నత స్థాయి 676.8 అడుగులు.

నది ఇంకా పొంగుతున్నదని యీరోజు 676.10 అడుగులు కాలవచ్చునని అధికార వార్తలు వెల్లడిస్తున్నాయి.

ఢిల్లీ ప్రాంతములోని 51 పల్లపు గ్రామాలు మునిగి పోవడము కాకుండా, ఆస్తులు పొంగిన ఫలితముగా నగరములోకి కలుషిత వాటర్ అధికమైపోతోంది అలముకయైనాయి.

వరద ప్రాంతాలను దాదాపు 8000 మంది గత 24 గంటలలో విడిచి పెట్టారు. మరో పక్కగ్రామాలను కూడా విడిచి పెట్టవలసి వస్తుందని ఊహిస్తున్నారు.

ఉధ్యాట్ చే సమితి బడ్జెటు సమర్పణ

న్యూయార్క్, ఆగస్టు 16

1967 ఐక్యరాజ్య సమితి బడ్జెటు కింద 118,227,800 డాలర్లు ప్రధాన కార్యదర్శి ఉధాంట్ సమర్పించారు. వర్తమాన సంవత్సర బడ్జెట్ కన్న 5.5 శాతం ఎక్కువ.

దాదాపు 4,000,000 డాలర్లు ఎక్కువ వేతనాల క్రింద ఉద్యోగులకు ఇవ్వడమే పెరుగుదలకు కారణమని ఉధాంట్ చెప్పారు.

మిగిలిన రెండు ఐక్యరాజ్య సమితి వ్యాపార అభివృద్ధి సంస్థ సమావేశాలకు తదితర కార్యకలాపాల విస్తరణకు వినియోగించ బడుతుంది.

బడ్జెట్ ప్రశ్నలపట్ల నేడు ప్రకటించిన సలహాదారుల సంఘం రిపోర్టు ఉధాంట్ అంచనా మొత్తంలో సుమారు 1,780,000 డాలర్లు తగ్గించాలని కోరింది.

సర్వప్రతినిధి సమావేశంలో సంప్రదించి తుది నిర్ణయం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల వార్షిక సమావేశాన్ని పదమూడవ తేదీన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ పరోల్కర్ ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం.

జ్యోతిర్వేద సంసత్

మైలారుగడ్డ, ఆగస్టు 16

1958 ఆగస్టు 15 నాడు ఈ జ్యోతిర్వేద సంసత్ అవతరించినది. ఇప్పటికి 8 సంవత్సరాలు నిండినవి. స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకొని అంతర్జాతీయ సమావేశము జరుపబడినది. నేడే ఈ సంస్థ ఆవిర్భవించిన దినము గావున ఆ సందర్భమును పురస్కరించుకుని శ్రీ మదాచార్య రఘునాథ చక్రవర్తిగారి అధ్యక్షతన సభ సమావేశ మయినది. ప్రారంభకులు పండిత విజయశ్రీ మాధవశర్మ సిద్ధాంతిగారు తమ ప్రసంగములో "ఇతరవర్గీకృత క్యాలెండర్ రిఫారం" కమిటీ పండితులు, అనేక సంవత్సరముల శాస్త్రపరిశోధనానుభవము నుండి "ఇండియన్ ఎఫెమిరిస్ అండ్ జాంత్రిక్ అల్మనాక్"ను మరియు 13 భాషలలో "రాష్ట్రీయ పంచాంగ"మును ప్రకటించుచున్నారు. ఇట్టి పంచాంగములను వాడుకొను పద్ధతులను యీ సంసత్ పండితులు ఉచితముగా ప్రజలకు బోధించు చున్నారు. పండిత నెహ్రూగారి ఆదేశానుసారము యీ "సంసత్" వారు కృషిచేయు చున్నారు. "దృగ్గణిత" పద్ధతి మిక్కిలి సహజమైనదియు ఇండియన్ క్యాలెండర్ రిఫారం కమిటీ వారు, జ్యోతిర్వేద సంసత్ పండితులు చేయు పరిశోధనలు అద్భుతము లగుటచే దృగ్గణిత పంచాంగములే సర్వకార్యములకు ఆచరణ యోగ్యము లయినవి అనుటలో సందేహము లేదనియు పేర్కొన్నారు. గణితశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రము, ధర్మశాస్త్రములలో గల జ్యోతిర్గణిత సిద్ధాంత రహస్యములను పండిత పామరులకు యీ సంసత్ పండిత ప్రసంగాలు లోధించు చున్నారు. దినదినాభివృద్ధిగ రాష్ట్రీయ పంచాంగము ఆధిక సంఖ్యాక ప్రజలను ఆకర్షించు చున్నదనుట అధికసంఖ్యలో ప్రచురించ వలసినదిగా కేంద్ర ప్రభుత్వమును ప్రచారమునకు సమర్పించ వలసినదిగా రాష్ట్రప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి.

కార్యదర్శి వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

అమెరికాలో గ్రంథాలయ ఉద్యమము

బాదాపు నాలుగు సంవత్సరాల పాటు అమెరికా దేశములో ఫెలోషిప్పు లైబ్రేరియన్‌గా పనిచేస్తూ వెలుపుమీద భారతదేశము వచ్చిన తెలుగు వాస్తవ్యులు శ్రీ వి. రాజగోపాల్ గారు కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘముగారు గ్రంథాలయ శిక్షణాలయ తరపున శ్రీ రోత్తమ భవనములో సభ యేర్పాటు చేయబడినది. ఈ సభకు శ్రీ దెట్టి మాధవరావు చౌదరి అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లాలో లోకల్ లైబ్రరీ అధికారిణి కార్యదర్శి శ్రీ వేముల పల్లి చంద్రశేఖరరావుగారు అహూతులకు స్వాగతంచెప్పారు శిక్షణాలయ ప్రధానాధ్యాపకులు శ్రీ వెలగా వెంకటప్పయ్యగారు అతిథులను సభికులకు పరిచయం చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో లోకల్ లైబ్రరీ అధికారిణి కార్యదర్శి శ్రీ వి. గోవిందరావుగారు సభ ప్రారంభిస్తూ శిక్షణ పొందుతున్న అభ్యర్థులు శ్రీ రాజగోపాల్ లాంటి వారిని ఆదర్శముగా తీసుకోవలెనని, హక్కులు, కార్యక్రమాలు గుర్తెరిగి గ్రంథాలయంలో మెలగవలెనని గ్రంథాలయ ఉద్యమానికి దివ్యమయిన భవిష్యత్ కలదని చెబితిరి.

శ్రీ వి. రాజగోపాల్ అమెరికాలో గ్రంథాలయోద్యమాన్ని గురించి ముఖ్యముగా పౌర గ్రంథాలయాలు, పరిశోధన గ్రంథాలయములు ప్రజాజీవితాన్ని ప్రభావితంచేసిన తీరు తెన్నులను గురించి వివరించారు అమెరికాలో గ్రంథాలయ ఉద్యోగుల స్థాయి చాలా హెచ్చుగా వుంటుందని, అందుకు అనుగుణముగా వారు విరామ మెరుగక పరిశ్రమిస్తారని భారత దేశములో గూడ గ్రంథపాలకులు ఉద్యమం కోసం విశేషముగా కృషిసల్పవలె నని చెప్పారు.

కడపయ్యడలో యస్. వి. సి అధికారులకోగ టి శ్రీజ ఇనేయుజగారు ప్రసంగిస్తూ సాంకేతికంగా దేశము అభివృద్ధి చెందుతున్న యీ తరుణములో గ్రంథాలయ ఉద్యమం విశేషముగా అభివృద్ధి చెందాలన్నారు.

శ్రీ మాధవరావుగారు తమ అధ్యక్షోపన్యాసములో భారత దేశములో గ్రంథాలయోద్యమాభివృద్ధిని, శ్రీ రాజగోపాల్ లాంటి వారు విదేశాలలో కృషిచేసి భారత దేశానికి తిరిగి వచ్చి తమ లు తెలిపినవి, శ్రీ రాజగోపాల్ లాంటి వారు విదేశాలలో కృషిచేసి భారత దేశానికి తిరిగి వచ్చి తమ లు తెలిపినవి, శ్రీ రాజగోపాల్ గారి వ